# అధికారుల మాటలు లెక్క చేయని కల్లు దుకాణం యాజమాన్యం

- అబ్కారీ ఆఫీసర్ డోర్ బంద్ చేయమని చెప్పినప్పటికీ దుకాణం తెరిచి ఉంచిన కల్లు దుకాణం
- వారి వెనుక ఎవరి అండదండలు ఉన్నాయో తెలియాల్సి ఉంది
- హనుమాన్ మందిరం దగ్గర ఇబ్బందిగా మారిన కల్లు దుకాణం
- ఇకనైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కాలనీ వాసుల డిమాండ్

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతి-నిధి'**





గజ్వేల్ పట్టణం 7,8 వార్డు లో ఉన్న కల్లు దుకాణం తీసేయాలని గత నెలలో కల్లు దుకాణం ఎదుట కాలనీ వాసులు ధర్నా చేసి, అబ్కారీ ఆఫీసర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సమస్య పై స్పందించిన అబ్కారీ ఆఫీసర్ కల్లు దుకాణం దగ్గరకు వచ్చి సమస్య చూసి గుడి సైడ్ గల్లి డోర్ మూసివేయాలని ఆదేశించారు. వారు వచ్చి చెప్పి వెళ్లాకా వారం రోజులు డోర్ ఓపెన్ చేయలేదు మరుసటి రోజు నుండి కల్లు దుకాణం డోర్ ఓపెన్ చేసి యదేచ్చగా దుకాణం నడుపుతున్నారు. కాలనీ వాసులు మాట్లాడుతూ ఎవరి అండదండలతో దుకాణం నడుపుతున్నారని, అబ్కారీ ఆఫీసర్ వచ్చి చెప్పిన వారి మాటలు లెక్క చేయకుండా దుకాణం నడుపుతున్నారని, వారి వెనుక ఎవరు ఉన్నప్పటికీ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

కల్లు దుకాణం ఉండడం వల్ల మా ఇంటి ఆడబిడ్డలు బయటకు వెళ్లాలంటే ఇబ్బందిగా మారిందని, కల్లు తాగి కాలనీలో ఉన్న హనుమాన్ టెంపుల్ దగ్గర యూరిన్ చేస్తున్నారని, కల్లు దుకాణంకు వచ్చే వారి వాహనాలు రోడ్డు పై పెడుతున్నారని, కల్లు దుకాణం చెత్త మొత్తం మోరిలో వేస్తున్నారని, మొరిలో యూరిన్ పోయడం లాంటివి చేయడంతో కాలనీ వాసులు ఇబ్బందికి గురవుతున్నారని, రోడ్డు మీద బండ్లు పెట్టడంతో కాలనీలోకి చెత్త బండి కూడా రావట్లేదని, కల్లు దుకాణంకు వచ్చేవారు ఇంటి ముందు కూర్చొని అసభ్య పదజాలం మాట్లాడడం చేస్తున్నారని, గత నెలలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ కి కూడా వినతి పత్రం అందజేశామన్నారు. ఈ సమస్య పై వేంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.



## యాట నర్సిములును పరామర్శించిన మాజీ యఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ ప్రతినిధి :**

జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ యాట మల్లయ్య కుమారుడు యాట నర్సిములు బుధవారం ఉదయం బైక్ ఆక్సిడెంట్ కావడంతో తీవ్రంగా గాయాలు కాగా గజ్వేల్లోని హాక్స్ కేర్ హాస్పిటల్ లో చికిత్స పొదుతున్న యాట నర్సిములును మాజీ రాష్ట్ర యఫ్డిసి చైర్మన్ గజ్వేల్ బీ ఆర్ యస్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి గజ్వేల్ మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి పరామర్శించి మనోధైర్యంతో ఉండాలని అధైర్య పడవద్దని సానుభూతి తెలిపారు. వీరితో పాటుగా బీ ఆర్ యస్ నాయకులు నావాజ్ మీరా బీ ఆర్ యస్ యూత్ నాయకులు బొల్లు అయిల్లయ్య రంజిత్ రెడ్డి గోల్లేన నర్సిములు ఈరమైన స్వామి కాదుర్ల మహేష్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసిన బహుజన మిత్రులు

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ అక్బర్ పేట భూంపల్లి అక్టోబర్ 16 ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా,అక్బర్ పేటభూంపల్లి మండల, భూంపల్లి గ్రామానికి చెందిన దాసరి పెండ్యాల లక్ష్మణ్ గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోయిన విషయం తెలుసుకొని ,ఈ రోజున బహుజన మిత్రుల అద్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి, వారికి చేయుతగా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు .ఈ కార్యక్రమంలో దాసరి సంక్షేమ సంఘం సభ్యులు మరియు బహుజన మిత్రులు తదితరులు పాల్గొన్నారు





## కలియుగ దైవాన్ని దర్శించుకున్న బిఆర్ఎస్ నాయకులు

- ఆకునూరు గ్రామ అధ్యక్షుడితో పాటు దర్శించుకున్న నాయకులు

**చేర్యాల, అక్టోబర్ 16 (సిద్దిపేట పవర్)**


చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్.పార్టీ గ్రామ అధ్యక్షుడు పాల బాలరాజు గురువారం తిరుపతి లో ఉన్న వెంకటేశ్వర స్వామి నీ దర్శించుకున్నారు..ఈ సందర్భంగా పాల బాలరాజు మాట్లాడుతూ మా గ్రామ ప్రజలు అందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉండాలి అని ఆ వేంకటేశ్వర స్వామి నీ వేసుకున్నాను అని తెలిపారు..అదే విధంగా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో మా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆశీస్సులతో ఆకునూరు లో బి.ఆర్.ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తామని పాల బాలరాజు ధీమా వ్యక్తం చేశారు..వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నవారిలో మాజీ వార్డు మెంబర్ రణం ప్రశాంత్, పొడల హరి, బాయిని రామ్ లు ఉన్నారు..



## బాధితుల పరామర్శించిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు మేడిశెట్టి నాగరాజు

**సిద్దిపేట పవర్ మిరుదొడ్డి అక్టోబర్ 15.**

సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన మిరుదొడ్డి పరిధిలోని చెప్యాలా ఆరు కుటుంబాల బాధితులకు 6:00 క్వింటాళ్ల బియ్యం సుమారు 50 కిలోల చొప్పున బాధితుల కుటుంబాలకు రాములు నక్క శంకర్ నక్కరాజు ఎండి గోరిమియా రాములు కుటుంబాలకు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేడిశెట్టి నాగరాజు పార్టీ నాయకులు సత్యం నర్సింలు చిన్న రాములు స్వామి రాంరెడ్డి నరేష్ నర్సింలు భాను స్వామి తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నూతన సిద్దిపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శిగా దేవసాని వాసుదేవ్

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**



తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం 2025 26 సంవత్సరపు ఎన్నికలు బుధవారం ఎన్నికల అధికారి సిహెచ్. నరసింహులు ఆధ్వర్యంలో జరిగినాయి. హోరాహోరీ పోటీలో జరిగినాయి.నూతనంగా ఎన్నికైన సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్ మాట్లాడుతూ పద్మశాలీలు జిల్లాలో వివిధ హోదాలో, వివిధ డిపార్ట్మెంట్ల లో పనిచేయుచున్నారు.వారందరికీ ఐకమత్య కోసం, వారి సమస్యలను పరిష్కారం కోసం మేమంతా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్ మాట్లాడుతూ ఎన్నికలలో రెండోసారి కూడా మమ్మలను గెలిపించుకున్నందుకు మాకు చాలా సంతోషంగా ఉందన్నారు. మేము ఎల్లప్పుడూ ఉద్యోగులకు అండగా ఉండి పోరాడుతా మన్నారు. వధూవరుల పరిచయ వేదిక ద్వారా పెండ్లి సంబంధాల కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసినాము అన్నారు. పెండ్లి సంబంధాలు ఏమైనా ఉంటే వాట్సాప్ గ్రూప్ ద్వారా బయోడేటా, ఫోటో పంపించమన్నారు.ఉద్యోగస్తుల అందరికీ గ్రూప్ ఇన్సూరెన్స్ చేపిస్తామని, కొత్త సభ్యత్వం కార్యక్రమం చేపడతామని, తాత్కాలిక ఉద్యోగులను కూడా మన సంఘంలో సభ్యత్వం ఇచ్చి సంఘములో భాగస్వామ్యులను చేస్తామన్నారు.సంఘ పటిష్టత కోసం కృషి చేస్తామన్నారు.

## ఇండియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మెగా ప్లాంటేషన్ కార్యక్రమం

**సిద్దిపేట పవర్:**

సిద్దిపేట పట్టణ శివారులో ఉన్న తేజోవనం అర్బన్ పార్క్ ను పర్యాటకుల కోసం మరింత సౌకర్యవంతంగా చేయడం జరుగుతుందని డిఎఫ్ఓ శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు గురువారం తేజోవనం అర్బన్ పార్క్ లో సిద్దిపేట ఇండియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మెగా ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓ మాట్లాడుతూ.. పర్యాటకుల సౌకర్యార్థం మరిన్ని సౌకర్యాలు ఇక్కడ కల్పించడం జరుగుతుందన్నారు. తమ కోరిక మేరకు ఇండియన్ బ్యాంకు వారు మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ వాకింగ్ ట్రాక్ కూడా అందుబాటులో ఉందని, ఆరోగ్యకరమైన జీవనం కోసం ప్రతి ఒక్కరు వాకింగ్ చేయవచ్చన్నారు. ఈ సందర్భంగా ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ సుధాకర్ రావు మాట్లాడుతూ.. నెలకు ఒక మొక్క చొప్పున పూలు పూచే విధంగా ప్రణాళిక రూపొందించి మొక్కలు నాటడం జరిగిందన్నారు. కాలుష్య నియంత్రణే లక్ష్యంగా సిద్దిపేట ఇండియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ సుధాకర్ రావు, జోనల్ సెక్యూరిటీ అధికారి గోపాల్ స్వామి, బ్రాంచ్ మేనేజర్ నాగ భూషణం, బ్యాంక్ అధికారులు వినయ్ రాజు, బాబు సింగ్,మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.




## కార్ల అద్దె పేరిట ఘరానా మోసం

- యజమానులకు కుచ్చుటోపి
- చాకచాక్యంగా పట్టుకున్న చిలకలగూడ పోలీసులు
- రూ80 లక్షల విలువ చేసే ఏడు కార్లు స్వాధీనం

**సికింద్రాబాద్, అక్టోబర్ 16 (సిద్దిపేట పవర్ ) :**



చిలకలగూడ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి కార్ల అద్దె పేరిట ప్రజలను మోసం చేసిన దొంగల గ్యాంగ్‌ను పట్టుకున్నారు. వీరి వద్ద నుంచి రూ.80 లక్షల విలువైన 7 కార్లను స్వాధీనం చేసుకున్నారు. ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి, అడిషనల్ డీసీపీ జె.నర్సయ్య, ఏసీపీ శశాంక్ రెడ్డి లు గురువారం చిలకలగూడ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ప్రధాన నిందితుడు నామాల గుండుకు చెందిన సంగిశెట్టి ప్రవీణ్ కుమార్ (44) తన అనుచరులు కార్వాన్ కు చెందిన మొహమ్మద్ రిజ్వాన్ (33) మరియు తార్నాక కు చెందిన జి. అమరేందర్ (32)తో కలిసి, కారు యజమానులను అధిక అద్దె ఇస్తామని నమ్మించి వాహనాలను అద్దెకు తీసుకున్నాడు. మొదట ఒకటి రెండు నెలలు అద్దె చెల్లించి నమ్మకం పొందిన తర్వాత,క్రమంగా చెల్లింపులు ఆపి వాహనాలను తిరిగి ఇవ్వకుండా, వాటిని ఇతరులకు ఇచ్చి డబ్బు సంపాదించేవాడు.

**మోసం వివరాలు**

అంబర్‌పేట్‌కి చెందిన జ్ఞానేశ్వర్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు. ప్రవీణ్‌కు జ్ఞానేశ్వర్‌తో పాటు అతని స్నేహితులు కలిపి 8 కార్లు ఇచ్చారు. కానీ తర్వాత ప్రవీణ్‌అద్దె ఇవ్వకపోగా, సదరు ఏడు కార్లను తన స్నేహితులు రిజ్వాన్,అమరేందర్ లకు రూ 9.10 లక్షలకు వాటిని విక్రయించాడు. యజమానులు వాహనాల అద్దె అడిగితే కార్లు తన వద్ద లేవని చెప్పి మాయమయ్యాడు. ఆ తర్వాత పోలీసులు విచారించగా, ప్రవీణ్ తన నేరాన్ని ఒప్పుకోగా, అతడితో పాటు మిగితా ఇద్దరు రిసీవర్లను కూడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**పోలీసుల పట్టివేత**

నిందితులను చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ బి. అనుదీప్, ఎస్ఐ ఎస్. అంజనేయులు బృందం ప్రత్యేక నిఘా పెట్టి ఉప్పల్ ప్రాంతంలో ప్రధాన నిందితుడు ప్రవీణ్ ను అదుపులోకి తీసుకున్నారు. మొత్తం ముగ్గురు నిందితులను గురువారం అరెస్ట్ చేసి, 7 కార్లను తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌ను డీసీపీ ఈస్ట్ జోన్ బి. బాలస్వామి, అదనపు డీసీపీ జె. నర్సయ్య, ఏసీపీ కె. శశాంక్‌రెడ్డి పర్యవేక్షించారు.కారు యజమానులు అద్దెకు ఇచ్చే ముందు, అద్దెదారుల వివరాలు, రిజిస్ట్రేషన్‌సంస్థల ప్రామాణికతను తప్పనిసరిగా పరిశీలించాలంటూ పోలీసులు హెచ్చరించారు. నిందితులను పట్టుకున్న పోలీస్ అధికారులు, సిబ్బందిని సిటీ పోలీస్ కమిషనర్ అభినందించారు. పట్టుబడిన కార్లు,వాటి యజమానుల వివరాలు: ఎర్టిగా (TS11UD0785) - జ్ఞానేశ్వర్, అంబర్‌పేట్ 2. స్విఫ్ట్ డిజైర్(TS11UD1975) - పాండు, బాగ్అంబర్‌పేట్ 3. ఎర్టిగా (TS02UD9727) - రజిత, కరీంనగర్ 4. బాలెనో (TG15T2197) - మణికంఠ, అమీన్‌పూర్ 5. ఎర్టిగా (TS10UC8318) - సుదర్శన్, బన్సీలాల్‌పేట్ 6. డిజైర్(TS11UD0948) - మురళీకుమార్, మూసారంబాగ్ 7. ఎర్టిగా (TS02UD5640) - శ్రావణి, కరీంనగర్

## 18న బందుకు అందరూ సహకరించాలి

**సిద్దిపేట పవర్ మిరదొడ్డి అక్టోబర్ 15**



18 తారీకున బీసీ బందుకు పిలుపునివ్వడంతో ప్రతి ఒక్కరు బీసీ బందుకు సహకరించాలని బీసీ నాయకులు తుమ్మల బాలరాజు, సుతారి నరసింహులు సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్ల పైన చిన్న చూపు చూడకుండా 42% రిజర్వేషన్ కల్పించే విధంగా చొరవ చూపాలని కోరారు. మేం ఎంతో మాకు అంత రిజర్వేషన్లు కచ్చితంగా కల్పించాలని సూచించారు. అగ్రకుల పార్టీలు బిసి రిజర్వేషన్లను అడ్డుకోవాలని చూస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని బీసీ నాయకులు హెచ్చరించారు. కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీలు మొసలి కన్నీరు కార్చకుండా బీసీ ఉద్యమానికి సహకరించాలని తెలిపారు. 42% బీసీ రిజర్వేషన్ల కొరకు 18 తారీకున బందుకు పిలుపునివ్వడం జరిగింది కావున దీనికి అందరూ సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన నాయకులు పలువురు పాల్గొన్నారు.